


Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక




గురువారం 13-11-2025 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :162 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్



## అమృత్ పథకం నిధులు విడుదల చేయండి

### నిర్మలా సీతారామన్‌ను కోరిన మంత్రి నారాయణ

దిల్లీ: దిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ.. ఉన్నతాధికారులతో కలిసి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. మున్సిపల్ శాఖకు సంబంధించి కేంద్ర పథకాల ద్వారా రావాల్సిన నిధుల కేటాయింపు, విడుదలపై ఆయన కేంద్రమంత్రితో చర్చించారు. అమృత్ పథకం నిధులు, 15వ ఆర్థిక సంఘం పెండింగ్ నిధులు విడుదల చేయాలని కోరారు. మంత్రి నారాయణ విజ్ఞప్తిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు.

# దిల్లీ పేలుడు ఘటన..

### బాధితులకు ప్రధాని మోదీ పరామర్శ

- దిల్లీ ఎర్రకోట సమీపంలో కారు పేలుడు ఘటనలో గాయపడిన వారిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు.
- భూటాన్ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న వెంటనే నేరుగా ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి వెళ్లారు.
- గాయపడిన వారితో మాట్లాడి, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.
- క్షతగాత్రుల పరిస్థితిని అక్కడి వైద్యులు ప్రధానికి వివరించారు.



మిగతాది 2లో

## జాగృతిని విమర్శించడమే అధికార, ప్రతిపక్ష పార్టీ నేతల పని: కవిత



నల్గొండ అర్బన్: ప్రజా సమస్యలు గుర్తించి ప్రభుత్వంతో పరిష్కారం చేయించడమే తెలంగాణ జాగృతి లక్ష్యమని సంస్థ అధ్యక్షురాలు కవిత అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడారు. ఆస్పత్రుల్లో సిబ్బంది సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నా.. పూర్తిస్థాయిలో వసతులు లేకపోవడం విచారకరమన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.
ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లాంటి పెద్ద నాయకులు ఉన్నా.. జిల్లా అభివృద్ధిలో వెనుకంజలో ఉందని దుయ్యబట్టారు. జిల్లా కేంద్రంలో తన ఫ్లెక్సీలను చించివేయడం సరైన పద్ధతి కాదన్నారు. జాగృతి సంస్థతో పెట్టుకున్న వాళ్లు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. జిల్లాలో ప్రతిపక్షం ఎక్కడా లేకపోవడం వల్ల అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీ నాయకులు జాగృతిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు.

## నాగార్జున కుటుంబంపై నా వ్యాఖ్యలు ఉపసంహరించుకుంటున్నా: కొండా సురేఖ





# వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

### రాష్ట్రవ్యాప్తంగా 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్
### రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు
### రవాణాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష



వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్, రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో రవాణాశాఖ ఉన్నతాధికారుల తో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా నిరంతరం ఉండేలా ఎలాన్ ఆఫ్ యాక్షన్ చేపడుతున్నట్లు వివరించారు. అందులోభాగంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడానికి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్, పెనాల్టీతో పాటు ఆయా వాహనాలను స్వాధీనం చేసుకుంటామని వివరించారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు వివిధ ప్రాంతాల నుంచి సమాచారం అందుతుందని చెప్పారు. శాండ్, ల యాష్, స్టోన్, బిల్డింగ్ మెటీరియల్స్ తరలించే వాహనాలను ప్రత్యేకంగా తనిఖీలు చేపడతామన్నారు. అందుకోసం డీటీసీ, ఎంవీఐ, ఏఎంవీఐలతో కూడిన బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, వ్యవసాయ ట్రాక్టర్ల వారిని వేధించ వద్దని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పొన్నం కీలక ఆదేశాలు జారీ చేశారు.

## కళ తప్పిన చాందినీ చౌక్..

### రూ.కోట్లలో వ్యాపారాలకు దెబ్బ!




2లో..



## కాళేశ్వరం పునరుద్ధరణకు కసరత్తు

### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హైదరాబాద్: మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణకు శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కసరత్తు జరుగుతోందని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఆనకట్టల పునరుద్ధరణ సహా నీటిపారుదలశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

2లో..

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేళ హాల్‌చల్..

### పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు!



2లో..



2లో..

## స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధం: మంత్రి శ్రీధర్‌బాబు

# నమో అంటే..

## నాయుడు, మోదీ కలయిక: ఏపీ మంత్రి లోకేశ్

- బుధవారం దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
- పరిశ్రమలు ఏపీని ఎంచుకోవడానికి మూడు కీలక కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు.
- సీఎం చంద్రబాబు, వేగవంతమైన ప్రక్రియ, ఎకో సిస్టమ్ అని వివరించారు.




2లో..

# సంపాదకీయం

## అమెరికా 'షట్‌డౌన్' సామాన్యులకే సంకటం

అక్టోబరు ఒకటవ తేదీ నుంచి అమెరికాలో కొనసాగుతున్న ఫెడరల్ ప్రభుత్వ మూత ( షట్‌డౌన్ )ను ఎత్తివేసేందుకు ఆదివారం నాడు నాంది పలికారు. మూత 41వ రోజు సోమవారం నాడు ఎనిమిది అంశాలపై పార్లమెంటు ఎగువ సభ సెనెట్‌లో తీర్మానాలు ఆమోదం పొందాయి. బుధవారం నాడు ప్రజాప్రతినిధుల సభ కాంగ్రెస్ ముందుకు వచ్చిన తరువాత చేసే తీర్మానంతో అధికారికంగా ప్రభుత్వ మూతకు తెరపడుతుందని భావిస్తున్నారు. గతంలో తొలిసారి అధికారానికి వచ్చినపుడు 2019లో 35 రోజుల పాటు మూత తరువాత తన రికార్డును ట్రంప్ బద్దలు కొట్టాడు. రారాజునంటూ దిగిరానని బెట్టు చేసిన డోనాల్డ్ ట్రంప్ మెట్టు దిగటంతో జనవరి 31 వరకు ప్రభుత్వానికి అవసరమైన నిధులను పొందేందుకు వీలుగా సెనెట్ 60–40 ఓట్లతో ఆదివారం నాడు ఒక తీర్మానాన్ని ఆమోదించింది. జనవరి ఒకటవ తేదీతో ముగియనున్న ఆరోగ్య సంరక్షణ సబ్సిడీ పథకాన్ని కొనసాగించేందుకు ట్రంప్ అంగీకరించటంతో ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీకి చెందిన ఎనిమిది మంది సెనెట్ సభ్యులు మద్దతు ఇవ్వటంతో సర్కార్ గట్టెక్కింది.

కొన్ని శాఖలకు తగినన్ని నిధులు కేటాయించటంలో తలెత్తిన సమస్యల కారణంగా 1980 దశకం నుంచి ఇప్పటి వరకు 21 సార్లు ప్రభుత్వ మూతలకు దారితీశాయి. ప్రారంభంలో కొద్ది గంటలతో మొదలై ఇప్పుడు వారాల తరబడి కొనసాగుతున్నది. ప్రారంభంలో ఈ మూతల కాలంలో ప్రభుత్వ ఉద్యోగులపై ఎలాంటి చర్యలు ఉండేవి కాదు, ఇటీవలి 11 మూతల సమయంలో వారిపై వేటు పడటం సాధారణంగా మారింది. సామాన్యులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అమెరికా –మెక్సికో సరిహద్దులో ఇనుప గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్న డోనాల్డ్ ట్రంప్ ప్రతిపాదనకు వ్యతిరేకత వ్యక్తం కావటంతో 2018–19లో 35 రోజులు, అంతకు ముందు వివిధ సంక్షేమ పథకాలకు కోతలను ప్రతిపాదించటంతో బిల్ క్లింటన్ ఏలుబడిలో 21 రోజులు, ఆరోగ్య సంక్షేమానికి సబ్సిడీలను పెంచాలన్న బరాక్ ఒబామా ప్రతిపాదనలకు వ్యతిరేకంగా 16 రోజుల పాటు ప్రభుత్వం మూతపడింది. ఇప్పుడు అదే ఒబామా అమలు చేసిన ఆరోగ్య పథకానికి జనవరి ఒకటి నుంచి నిధులు నిలిపివేయాలనే ప్రతిపాదనకు వ్యతిరేకంగా రికార్డు సృష్టించిన మూత ప్రారంభమైంది. 2013లో షట్‌డౌన్ కారణంగా 24 బిలియన్ డాలర్లు ఆర్థిక వ్యవస్థకు దూరమైనట్లు, ఆ ఏడాది నాలుగవ త్రైమాస కాలంలో జిడిపి 0.6 శాతం నష్టపోయినట్లు అంచనా వేశారు. తాజా ఉదంతంతో నష్టం ఎంతో తెలియాల్సి ఉంది. తెగేదాకా లాగితే రాజకీయంగా మరింత నష్టమన్న భయమే ట్రంప్‌ను దిగివచ్చేట్లు చేసింది. ప్రతిష్టాత్మకమైన న్యూయార్క్ మేయర్, రెండు రాష్ట్రాల గవర్నర్ ఎన్నికల్లో అధికార పార్టీ మట్టికరవటం, వచ్చే ఏడాది పార్లమెంటు మధ్యంతర ఎన్నికలు ఉండటంతో రిపబ్లికన్ పార్టీ మీద తీవ్ర ఒత్తిడి వచ్చిన ఫలితమే తాజా పరిణామం అని చెప్పవచ్చు. షట్‌డౌన్ చివరి రోజులలో రెండు వేల విమానాలు రద్దయ్యాయి. ఏడు వేల సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రయాణీకుల నుంచి వచ్చిన నిరసన కూడా దోహదం చేసి ఉండవచ్చు. రానున్న సెనెట్ ఎన్నికలలో ప్రతిపక్ష డెమొక్రాట్లు మెజారిటీ సాధించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కోట్లాది మంది పేదలు, యువత ఇబ్బందులు పడిన తీరు రానున్న రోజుల్లో ట్రంప్ మీద వ్యతిరేకత పెంచేదే తప్ప మరొకటి కాదు. ఇవన్నీ తెలిసినప్పటికీ ఆ పెద్దమనిషి ఎందుకు ఇలాంటి చర్యకు పాల్పడినట్లు? పాలకవర్గాల సేవలో తరించేవారికి సామాన్య జనం పట్టరు. 'మాగా' (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్–అమెరికాను మరోసారి గొప్పదానిగా చేద్దాం) రాజకీయాలు చెల్లవని న్యూయార్క్, న్యూ జెర్సీ, వర్జీనియా

# నమో అంటే..

## నాయుడు, మోదీ కలయిక: ఏపీ మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: నమో అంటే నరేంద్రమోదీ మాత్రమే కాదు.. నాయుడు, మోదీ కలయిక అని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. బుధవారం దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమలు ఏపీని ఎంచుకోవడానికి మూడు కీలక కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. సీఎం చంద్రబాబు, వేగవంతమైన ప్రక్రియ, ఎకో సిస్టమ్ అని వివరించారు. మంచి సంబంధాలు నెలకొల్పుతున్నందునే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయన్నారు.

"పెట్టుబడులకు వేగవంతమైన సౌకర్యాల కల్పన కీలకమన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు ఏపీని ఎంచుకున్నాయి. ఐటీ, తయారీ, సేవలు, పర్యాటక రంగాలు చాలా కీలకం. లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పలు రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కారు నడుస్తోంది. వికసిత్ భారత్ విజన్ మేరకు ముందుకు సాగుతున్నాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా సాగుతున్నాం. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకుని ప్రగతి దిశగా పయనిస్తున్నాం. విశాఖలో ఈనెల 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు జరుగుతోంది. సదస్సు నిర్వహణకు ఏపీకి అవకాశమిచ్చిన సీఐఐకి ధన్యవాదాలు. ప్రభుత్వం, విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులకు ఇదో అవకాశం. క్వాంటమ్, ఏఐ, మెటీరియల్ సైన్స్ తదితర రంగాల్లో మంచి అవకాశాలున్నాయి. సీఐఐ సదస్సులో 410 ఎంవోయూలు జరుగుతాయని భావిస్తున్నాం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నాం. పెట్టుబడుల ద్వారా 7.5లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి" అని లోకేశ్ తెలిపారు.

# వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

మొదటి పేజీ తరువాయి

ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ఓవర్ స్పీడ్ వాహనాలతోపాటు సీసీ బస్సులు సీజ్ చేయాలని స్పష్టం చేశారు. జేటీసీ, డీటీసీలు ప్రతి వారం రెండుసార్లు అంతర్రాష్ట్ర సీసీ బస్సులను తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. టిప్పర్లు, ట్రాలీలు టార్పాలిన్‌తో కప్పకుండా వస్తే చర్యలు తీసుకోవాలన్నారు. గత వారం చేవెళ్ల ప్రమాదం తర్వాత 2,576 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వాటిలో 352 లారీలు, 43 బస్సులు ఉన్నాయని వివరించారు. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు వేగవంతం చేయాలని.. సిబ్బందికి శిక్షణ బాట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలకు ఉపాధి అవకాశాల కోసం మహిళా ఆటోలకు అనుమతులు మంజూరు చేయాలని మంత్రులను ఆదేశించారు. రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా అవగాహన కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు, చిల్డ్రన్ అవేర్‌నెస్ పార్క్‌ల వద్ద చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.

## నాగార్జున కుటుంబంపై నా వ్యాఖ్యలు ఉపసంహరించుకుంటున్నా: కొండా సురేఖ

మొదటి పేజీ తరువాయి

ప్రముఖ నటుడు నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానన్నారు.

ఈ మేరకు ఆమె ఓ పోస్టు పెట్టారు. "నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు–ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా" అని పేర్కొన్నారు.

# దిల్లీ పేలుడు ఘటన..

మొదటి పేజీ తరువాయి

**బాధితులను పరామర్శించిన దృశ్యాలను ప్రధాని ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేస్తూ.. దాడి వెనుక ఉన్నవారిని చట్టం ముందు నిలబెడతామని హామీ ఇచ్చారు.**

**ప్రస్తుతానికి, ప్రధాని ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం.**

**దాడి కుట్రదారులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని భూటాన్ పర్యటన సందర్భంగానూ ప్రధాని హెచ్చరించారు.**

**కేంద్ర సంస్థలు దర్యాప్తును ముమ్మరం చేశాయని, దాడికి కారణాలను త్వరలో వెల్లడిస్తారని తెలిపారు.**

దిల్లీలోని ఎర్రకోట సమీపంలో చోటుచేసుకున్న కారు పేలుడు ఘటనలో (%ణవశ్రీష్త్రఱ దీశ్రీఖర్%) గాయపడిన వారిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. భూటాన్ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న వెంటనే నేరుగా ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి వెళ్లారు. గాయపడిన వారితో మాట్లాడి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. క్షతగాత్రుల పరిస్థితిని అక్కడి వైద్యులు ఆయనకు వివరించారు.బాధితులను పరామర్శించిన దృశ్యాలను ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ.. "దాడి వెనుక ఉన్నవారిని చట్టం ముందు నిలబెడతాం" అని హామీ ఇచ్చారు. కాసేపట్లో ప్రధాని ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. బాంబు దాడి కుట్రదారులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని భూటాన్ పర్యటన సందర్భంగానూ ప్రధాని మోదీ హెచ్చరించిన విషయం తెలిసిందే. కేంద్ర సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని, దాడికి కారణాలను అధికారులు త్వరలో వెల్లడిస్తారని తెలిపారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు.

# కళ తప్పిన చాందినీ చౌక్..

మొదటి పేజీ తరువాయి

దిల్లీ అంటే గుర్తొచ్చేవాటిలో చాందినీ చౌక్ ఒకటి. దేశంలోనే అతిపెద్ద హోల్‌సేల్ మార్కెట్‌లలో ఇదీ ఒకటి. శతాబ్దాల చరిత్ర దీని సొంతం. రోజు దాదాపు 4 లక్షల మంది ఇక్కడికి వస్తుంటారని, రూ.450 కోట్లు– రూ.500 కోట్ల మేర వ్యాపారం జరుగుతుందని అంచనా. కానీ, ఇటీవల ఎర్రకోట సమీపంలో పేలుడు ఘటనతో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. మార్కెట్‌లో రద్దీ గణనీయంగా తగ్గిపోయింది. దీంతో వ్యాపారాలపై ప్రభావం పడుతోంది. అయితే, ఇది తాత్కాలికమేనని స్థానిక ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు.ఇటీవల కారు పేలుడు జరిగిన ప్రదేశం.. చాందినీ చౌక్ మార్కెట్‌కు అతి సమీపంలో ఉంది. పేలుడు అనంతరం మార్కెట్‌లోనూ భయాందోళనలు నెలకొన్నాయి. కొంతమంది శరీర భాగాలు ఇక్కడి ఓ గేటు దగ్గర పడిపోయాయని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. ఈ క్రమంలోనే పోలీసులు.. ఎర్రకోటతోపాటు చాందీని చౌక్ మార్కెట్‌కు వెళ్లే మార్గాలను మూసివేశారు. జనాన్ని ఖాళీ చేయించారు. అప్పటినుంచి ఇక్కడికి వచ్చేవారి సంఖ్య భారీగా తగ్గింది. పెళ్లిళ్ల షాపింగ్ సీజన్ కావడంతో వ్యాపారాలపై తీవ్ర ప్రభావం పడుతున్నట్లు సమాచారం. రూ.300 కోట్లు– రూ.400 కోట్ల మేర వ్యాపారం దెబ్బతిన్నట్లు ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ ఓ వార్తాసంస్థకు చెప్పారు.

"పేలుడు నేపథ్యంలో ఎర్రకోట వైపు నుంచి చాందినీ చౌక్‌లోకి ఎవరూ ప్రవేశించకుండా పోలీసులు ఆంక్షలు విధించారు. అదేవిధంగా.. స్థానికంగా రవాణా సౌకర్యాలను నిలిపేశారు. మెట్రో స్టేషన్‌ను మూసివేశారు. బస్సులు నడవడం లేదు. ప్రైవేటు వాహనాలకు అనుమతి లేదు. దీంతో రద్దీ బాగా తగ్గింది. అయితే.. ఇదంతా తాత్కాలికమే. ఇది పెళ్లిళ్ల సీజన్. కాబట్టి.. పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్న తర్వాత వినియోగదారులు తిరిగి వస్తారు. ఇక్కడి వ్యాపారులు సైతం ఆశావహ దృక్పథంతో ఉన్నారు" అని ఎంపీ అన్నారు.

# కాళేశ్వరం పునరుద్ధరణకు కసరత్తు

మొదటి పేజీ తరువాయి

భారత రాష్ట్ర సమితి హయాంలో భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట దెబ్బతినడానికి.. అన్నారం, సుందిళ్ల ఆనకట్టలో లీకేజీలకు గల కారణాలు, వైఫల్యాలను విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జ్యుడీషియల్ కమిషన్ నివేదికలు పేర్కొన్నాయని తెలిపారు. డిజైన్లు – నిర్మాణం – నిర్వహణలో లోపాలు, సరైన నమూనా అధ్యయనాలు లేకపోవడాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక ప్రధానంగా ప్రస్తావించిందని.. ఆర్థికపరమైన అవకతవకలు, ప్రణాళికాలోపాలను జ్యుడీషియల్ కమిషన్ పేర్కొందని తెలిపారు. అవకతవకలు, నిర్లక్ష్యం వహించినందుకు కొందరు అధికారులు, ఏజెన్సీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫారసు చేసిందని మంత్రి పేర్కొన్నారు.

రాజకీయ పరంగా, ఇంజనీర్ల స్థాయిలోనూ లోపాలు ఉన్నాయన్న మంత్రి.. ఆనకట్టలను సాంకేతిక విధానంలో సరిచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సీడీఓ లోపాలను కూడా విచారణ సంస్థలు ఎత్తిచూపినందున నైపుణ్యం కలిగిన సాంకేతిక సంస్థలు, కన్సల్టెంట్ల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కన్సల్టెన్సీ సేవల కోసం పలు సంస్థలు ముందుకొచ్చాయని, 3 తుదిదశకు అర్హత సాధించాయన్న మంత్రి.. ఐఐటీ లాంటి సంస్థలతో కలిసి పనిచేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీడబ్ల్యూపీఆర్ఎస్ అవసరమైన పరీక్షలు చేస్తోందని, వరద ఉద్ధృతి తగ్గిన వెంటనే మరో 15, 20 రోజుల్లో జియోఫిజికల్, హైడ్రాలిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేళ హల్‌చల్..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి (%ఙఖుఎఱ ఝబంష్త్రఱని =వఎఎఎ%)పై కేసు నమోదైంది. మంగళవారం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా హల్‌చల్ చేసినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. పోలీసులు చెప్పినా వినకుండా యూసుఫ్‌గూడ వద్ద ఓ ఫంక్షన్‌హాల్లోకి అనుచరులతో ఆయన దూసుకెళ్లారని ఫిర్యాదు అందింది. ఉద్రిక్తతలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారంటూ కౌశిక్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధం: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. రాయదుర్గం టీ హబ్‌లో నిర్వహించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తెచ్చినట్లు వివరించారు.

"అంకుర పరిశ్రమలు రూ.వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలి. స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. ఇతర దేశాల్లోని అవకాశాల కోసం చూడవద్దు. ఇతర దేశాలు మనపై ఆధారపడే స్థితిక మనం ఎదగాలి" అని శ్రీధర్‌బాబు అన్నారు

# 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు








పీఎంఏవై బీఎల్సీ కింద 2,28,034 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ కింద 6,866 ఇళ్లు మొత్తం కలిపి 3,00,192 ఇళ్లు నిర్మించాం."అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను కూల్చేసింది**

'2014–2019 మధ్య రూ.16 వేల కోట్ల వ్యయంతో 8 లక్షల ఇళ్లు పూర్తి చేశాం. గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను చిదిమేసింది. 4.73 లక్షల ఇళ్లు రద్దు చేయడమే కాకుండా... 2.73 లక్షల మంది లబ్దిదారులకు చెల్లించాల్సిన రూ.900 కోట్లు బకాయిలు పెట్టింది. ఆ బకాయిలను చెల్లించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. గత పాలకులు గృహ నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారు. నివాస యోగ్యం కాని చోట్ల పేదలకు స్థలాలు ఇచ్చారు... ఇళ్లు నిర్మించకుండా వదిలేశారు. ఇళ్ల స్థలాల స్కీం పేరుతో స్కాం చేశారు. చదును చేసే పేరుతో అవినీతికి పాల్పడ్డారు. చివరకు ఇసుకలోనూ కోట్లు దోచుకున్నారు. ఐదేళ్లలో కేంద్రం డబ్బులిచ్చినా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా అభివృద్ధిని అడ్డుకున్నారు. ఇది పేదల ప్రభుత్వం. పేదలకు న్యాయం చేయడం కోసం అనునిత్యం పని చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం ఇచ్చే డబ్బే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇస్తోంది. పట్టణ ప్రాంతాల్లో రూ.2.50 లక్షలు, గ్రామీణ ప్రాంతంలో రూ.2 లక్షలు ఆర్థిక సాయం చేస్తోంది. దీనికి అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50,000, ఎస్టీలకు రూ.75,000, పీవీటీజీలకు రూ.1,00,000 చొప్పున ఇస్తున్నాం. ఇకపై ముస్లింలకు కూడా రూ. 50 వేలు అదనంగా అందజేస్తాం. దాదాపు 6 లక్షల మంది ఇళ్లు కట్టుకునే స్థోమత లేక నిలిపేశారు. వీటిని పూర్తి చేసేందుకు మేం సహకరిస్తాం. ఈ నిర్ణయంతో 3.73 లక్షల మంది బీసీలకు, 1.57 ఎస్సీలకు, 46 వేల మంది ఎస్టీలకు, 22 వేల మంది గిరిజనులకు మేలు జరుగుతుంది. ఈ అదనపు సాయం వల్ల ప్రభుత్వానికి రూ.3,220 కోట్ల ఖర్చవుతుంది. ఇంటి నిర్మాణాలు చేపట్టడంతోపాటు... తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు, గ్యాస్ కనెక్షన్, సోలార్ విద్యుత్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటాం."అని ముఖ్యమంత్రి తెలిపారు.

**అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం**

"సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యం. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త తయారు కావాలి. డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేస్తాం. రూ. 50 వేల కోట్ల బ్యాంకు రుణాలు తీసుకున్న పొదుపు మహిళలు సకాలంలో చెల్లిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంటిపైనే కరెంటు తయారు చేసుకునేలా సోలార్ ఏర్పాట్లు చేస్తాం. ఒకప్పుడు పొలంలో పంటలు పండేవి. ఇప్పుడు కరెంటు ఉత్పత్తి చేసే పరిస్థితి వచ్చింది. గత ప్రభుత్వం తాగునీటి పథకాలను కూడా నిర్వీర్యం చేసింది. జల్ జీవన్ మిషన్ ద్వారా కేంద్రం ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు ఇవ్వాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం పులివెందులకు కూడా నీరివ్వలేదు. త్వరలో పులివెందులకూ తాగునీరు అందిస్తాం. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు చేశాం. మహిళలకు దీపం పథకం కింద ఉచితగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. అర్హులకు పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. రైతులకు మూడు విడతలుగా ఆర్థిక సాయం అందించేలా అన్నదాత సుఖీభవ పథకాన్నీ అమలు చేస్తున్నాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మందిని ఉపాధ్యాయులుగా భర్తీ చేశాం. వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగం, పెట్టుబడులు అనే మాట వినపడలేదు. నాడు పారిశ్రామికవేత్తలు పారిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల కాలంలో రూ. 10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలను కుదుర్చుకున్నాం. విశాఖ సీఐఐ సదస్సులో మరో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుంటాం. 20 లక్షల మందికి ఉద్యోగాల కల్పన హామీకి కట్టుబడి ఉన్నాం. ఐదేళ్లలో కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేకపోయారు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.500 కోట్లు విడుదల చేసి రోడ్లన్నీ మరమ్మతులు చేస్తున్నాం. ప్రజలు కూడా తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలి. కులం, మతం, ప్రాంతం అని చూడకుండా... మంచి చేసే వారిని ఆశీర్వదించాలి."అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**నదుల అనుసంధానంతో కరువుకు చెక్**

"నదుల అనుసంధానం నా జీవిత ఆశయం. గంగా–కావేరి అనుసంధానం జరిగితే దేశంలో కరువు అనే మాట వినపడదు. సాగునీటి ప్రాజెక్టులను నేను ఎన్నడూ నిర్లక్ష్యం చేయలేదు. కరువు రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో తాగు, సాగు నీటి కొరత లేకుండా అన్నిచర్యలు తీసుకుంటున్నాం. వెనిగల్లు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండింది. మరో రూ.22 కోట్లు ఇస్తే మరిన్ని చెరువులకు నీరు అందే అవకాశం ఉండటంతో వెంటనే మంజూరు చేస్తున్నాం. వచ్చే ఏడాదికి శ్రీనివాసపురం రిజర్వాయర్ పూర్తి చేస్తాం. ఇక్కడ నుంచి చిత్తూరుకు హంద్రీనీవా నీరు మళ్లిస్తాం. అలాగే మొదటి ఫేజ్ లో నల్లమల సాగర్ ద్వారా వెలుగొండకు నీళ్లు తెస్తాం. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం. 2029 నాటికి స్వర్ణాంధ్ర సాకారం దిశగా అడుగులు వేస్తున్నాం."అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొలుసు పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన

## ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి.





ఇది కథ నిజం న్యూస్

సందర్భంగా బుధవారం సంగారెడ్డిలో ఐక్యత మార్చ్ ఘనంగా జరిగింది. కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని "మై భారత్" సంస్థ సమన్వయంతో ఐబి నుండి కలెక్టరేట్ వరకు ఈ పాదయాత్ర నిర్వహించారు. ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'వందేమాతరం 'జైహింద్' నినాదాలతో నగరం మార్మోగింది.

తరువాత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమాన్ని ఎంపీ రఘునందన్ రావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. వందేమాతరం గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ... ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ తో పాటు దేశానికి స్వాతంత్రం సిద్ధించిన 100వ సంవత్సరం 2047 వరకు భారత దేశాన్ని విశ్వ గురువుగా నిలపాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు . సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక. ఆయన చూపిన మార్గంలో యువత నడవాలి అన్నారు.

స్వాతంత్రం వచ్చిన సమయంలో భారతదేశ 536 సంస్థానాలతో చిన్న చిన్న ముక్కలుగా ఏ ప్రాంతానికి ఆ ప్రాంతం ఉండి ప్రత్యేక రాజ్యాలుగా ఉండేదని ఆ సంస్థానాలన్నిటిని భారతదేశంలో విలీనం చేసిన మహనీయుడు అఖండ భారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు అన్ని సంస్థానాలు భారతదేశంలో విలీనమైనప్పటికీ మన హైదరాబాద్ సంస్థానం తోపాటు కాశ్మీర్ భారతదేశంలో విలీనం కాలేదని అన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం కోసం ఆపరేషన్ పోలో నిర్వహించి 1948 సెప్టెంబర్ 17వ తేదీన భారతదేశంలో హైదరాబాద్ సంస్థనాన్ని విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు దక్కుతుందన్నారు. సంస్థానాల విలీనం ద్వారా అఖండ భారతావని నిర్మించిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు దక్కుతుందని అన్నారు.

## ఆడబిడ్డల కోసం 'ఎపిడ్యూరల్' అందుబాటులోకి తేవాలి: కవిత

- ప్రసవ సమయంలో మహిళలు భరించలేని నొప్పిని

ఇది కథ నిజం న్యూస్



అనుభవిస్తారని జాగృతి నాయకురాలు కవిత అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో డెలివరీ సమయంలో మహిళలకు 'ఎపిడ్యూరల్' అనే మత్తు మందు ఇస్తారని, దీని వల్ల నొప్పి ఉండదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ దీనిని అందుబాటులోకి తేవాలని మంత్రి రాజనర్సింహను కోరారు. %దీ=ా% పాలనలో తనకు ఈ ఆలోచన రాకపోవడం తప్పేనని, ఆడబిడ్డలు తనను క్షమించాలని %చీా+% జనంబాట కార్యక్రమంలో వ్యాఖ్యానించారు

## ఓకే దేశంగా మార్చిన ఘనత పటేల్ ది: కలెక్టర్

ఇది కథ నిజం న్యూస్




భారతదేశంలో 584 సంస్థానాలను ఓకే దేశంగా మార్చిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్కు దక్కిందని కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. సంగారెడ్డిలో బుధవారం యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. దేశం ఒక్కటిగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## . రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆదేశాల మేరకు ఈరోజు అల్లాదుర్గ మండలం సీతానగర్ గ్రామం. వరి కోను కేంద్రాన్ని ప్రారంభించిన కొప్పుల శేషరెడ్డి

ఇది కథ నిజం న్యూస్



ప్రియతమా నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి రాష్ట వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం ఈరోజు అల్లా దుర్గ్ మండల్ సీతనగర్ గ్రమంలో వారికొనుగోలు కేంద్రని ప్రారంభించిన వట్టి పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మిశేషారెడ్డీ . మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషా రెడ్డి . %వీ=ా% మల్లయ్య . మరియు ఏపియం రుక్మిణి సీసీ ఇందిర %=× ా౹జుూ% నవీన్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షుడు బెతయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్ ,బి. సాయిలు , గోపాల్, హనుమయ్య, సెంటరు నిరవకులు గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## హాస్టల్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటీయు డిమాండ్

- హాస్టల్ వర్కర్స్ వేతనాలు ఇవ్వకుంటే విధులు బహిష్కరణ...
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్...

ఇది కథ నిజం న్యూస్



జహీరాబాద్ లోని ఎస్సీ డిపార్ట్మెంట్ కాలేజ్ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్లకు 9 నెలలుగా వేతనాలు రాక అనేక అవస్థలు పడుతున్నారని,అయినా ప్రభుత్వం కార్మికులను పట్టించుకున్న పాపాపన పోలేదని, హాస్టల్ వర్కర్లకు వేతనాలు ఇవ్వని కాంట్రాక్టర్లను తక్షణమే తొలగించి కొత్త కాంట్రాక్టర్లను నియమించాలని లేదంటే ప్రభుత్వమే నేరుగా వేతనాలు ఇవ్వాలని సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు.హాస్టల్ వర్కర్లకు వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ సిఐటియు అధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ 9నెలలుగా వేతనాలు రాకుండా కార్మికులను మోసం చేస్తూ పెద్ద ఎత్తున కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ను తొలగించాలని ప్రభుత్వమే నేరుగా వేతనాలు ఇవ్వాలని ప్రతినెల వేతనం వచ్చేలా చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని, అవసరమైతే విధులను కూడా బహిష్కరణ చేస్తామని అన్నారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం..

ఇది కథ నిజం న్యూస్



జహీరాబాద్ నియోజకవర్గం లోని మొగుడంపల్లి మండలం రాయిపల్లి తాండాకు చెందిన జాదవ్ గోవింద్ బార్యా శాంతి బాయి అనారోగ్యంతో బాధపడుతు నెలరోజులుగా ఆసుపత్రిలో ఆపరేషన్ చికిత్స పొందిన కూడా ఆమె మృతి చెందడం జరిగింది విషయం తెలిసి ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం గారు ఈ రోజు తాండాకు వెళ్లి పార్థీవాదేహాన్నీ సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది,

## దర్జాగా వచ్చాడు.. బైక్తో పారిపోయాడు!

ఇది కథ నిజం న్యూస్




దర్జాగా వచ్చాడు, అందరూ చూస్తుండగానే ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకొని పారిపోయాడు. ఈ ఘటన రామాయంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక సిద్దిపేట చౌరస్తా అమోఘ రెస్టారెంట్ వద్ద పార్క్ చేసిన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తి దర్జాగా వచ్చి అందరూ చూస్తుండగా ద్విచక్ర వాహనాన్ని తీసుకొని పారిపోయాడు. చోరీ ఘటనను గుర్తించిన బైక్ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా సర్వ సభ్య సమావేశం

ఇది కథ నిజం న్యూస్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ సర్వ సభ్య సమావేశం తేదీ : 03-12-2025 (బుధవారం) ఉదయం 10:00 గంటలకు సమీకృత కార్యాలయ భవనం (కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్), సుబేదారిలో జరగనుంది.

ఈ సమావేశాన్ని సంస్థ అధ్యక్షులైన జిల్లా కలెక్టర్ నిర్ణయించినారు.కావున సభ్యులందరూ ఈ ప్రకటనను ఆహ్వానంగా పరిగణించి నిర్ణీత సమయానికి హాజరు కావలసిందిగా మనవి.

**సమావేశ ఎజెండా అంశాలు :**

1. గత ఐ.ఆర్.సి.ఎస్. హనుమకొండ ఏ.జి.ఎం.లో గైకొనిన ఎజెండా నిర్ణయాలపై ఆమోదం. 2. ఐ.ఆర్.సి.ఎస్. హనుమకొండ జిల్లా శాఖ 2022%-23, 2023-24, 2024-25 సంవత్సరాల వార్షిక నివేదికల ఆమోదం.
3. పై మూడు సంవత్సరాల ఆదాయ-వ్యయాల ఆడిటెడ్ లెక్కల ఆమోదం.
4. రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయ-వ్యయ బడ్జెట్ ఆమోదం. 5. ఆడిటర్ నియామకం. 6. అధ్యక్షుల అనుమతితో ఇతర అంశాలపై చర్చ.రెడ్ క్రాస్ సంస్థ, హనుమకొండ చే జారీ చేయునైనది.చైర్మన్ మరియు పాలకమండలి సభ్యులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ

## భారతీయ సంప్రదాయంలో పెళ్లి చేసుకున్న ఇటలీ జంట

ఇది కథ నిజం న్యూస్



భారతీయ సంప్రదాయంపై నమ్మకంతో ఇటలీ నుంచి వచ్చిన జంట కాశీలో వివాహం చేసుకున్నారు. పెళ్లి కూతురు యాంటీలియా, పెళ్లి కొడుకు గ్లోరియస్ సనాతన సంప్రదాయం ప్రకారం నవదుర్గ ఆలయంలో ఒక్కటయ్యారు. ఆచార్య మనోజ్ మంత్రాలు చదువుతుండగా ఈ జంట దండలు మార్చుకుని, బొట్టు పెట్టుకుని, అగ్నిసాక్షిగా ఏడడుగులు నడిచింది. ఏడాది క్రితం వీరు క్రిస్టియన్ పద్ధతిలో పెళ్లి చేసుకున్నపటికీ ఇప్పుడు భారతీయ సంప్రదాయంలో వివాహమాడటం గమనార్హం.

## సిఎంఆర్ ,రీలీఫ్ఫండ్. చెక్కులు అందజేయడం జరిగింది

- ముఖ్యమంత్రి సహాయనిధి )

ఇది కథ నిజం న్యూస్



హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఈ రోజున వంగ రామయ్య పల్లి గ్రామంలో వంగ లక్ష్మిప్రసన్న %ఌ/శీ% కృష్ణ రెడ్డి గారికి తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర రవాణా మరియూ బీసీ సంక్షేమశాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ అన్న గారి ఆదేశాల మేరకు సిఎంఆర్ఎఫ్ చెక్కు 28,000రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కావున గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి గార్కి మరియు హుస్నాబాద్ నియోజక వర్గ అభివృధి ఏ లక్ష్యంగం నిరంతరం నూతన అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తున్న ప్రజా నాయకులూ శ్రీ పొన్నం ప్రభాకర్ %మీాూ% , రాష్ట్ర మంత్రి వరు య్యులు గారికి వంగరామయ్యపల్లి గ్రామ ప్రజల తరపున వారికీ ప్రత్యేక ధన్యవాధాలు. వంగరామయ్యపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు బందెల హరీష్ బాబు , కిసాన్ సెల్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రేడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తిరుపతి నాయకు,రఘుపతి రెడ్డి మరి యూ వేముల వాడ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## విషాహారం తిని 62 మరణించిన గొర్రెల పెంపకందారులను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

ఇది కథ నిజం న్యూస్



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పెర్కపల్లి గ్రామంలో విషాహారం తిని గొర్రెలు మరణించగా బుధవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొర్రెల పెంపకం దారులను పరామర్శించారు సంఘటన గురించి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా గొర్రెలు 62 గొర్రెలు విషాహారం తిని మరణించాయని,మండల పశు వైద్యాధికారి వచ్చి చూసి, మళ్ళీ పోయారని, గొర్రెలకు సంబంధించిన ట్యాబ్లెట్ లు అడిగితే వైద్యులు లేవని చెప్పారని , మాజీ మంత్రి తో వాపోయారు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ పార్టీ తరఫున అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. మండల పశు వైద్యాధికారికి, పెద్దపల్లి జిల్లా పశు వైద్యాధికారితో రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఫోన్ ద్వారా మాట్లాడి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా చర్యలు తీసుకుని నష్ట పరిహారాన్ని అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బయ్యన్నగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులను అభినందించిన పూర్వ విద్యార్థులు పారేపల్లి నరేష్, ఆరేటి ఏసు, టెక్కం సీతారాం

ఇది కథ నిజం న్యూస్



భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతగా నిలిచిన బైనగూడెం గ్రామానికి చెందిన పనసకాయల హర్షిత ను ఘనంగా సత్కరించడం జరిగింది. మాక్ అసెంబ్లీలో మాట్లాడే అవకాశం రావడం పట్ల పారేపల్లి నరేష్ హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన హర్షితకు ఈనెల బాలల దినోత్సవం రోజున 9000 రూపాయలు బహుమతి అందజేయనున్నట్లు నరేష్ తెలియజేశారు. అలాగే వివిధ క్రీడల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించడం మరియు వారికి బాలల దినోత్సవం రోజున మెడల్స్ అందించటం అందిస్తామని నరేష్ తెలిపారు. స్కూల్ అభివృద్ధికి ఎంతో కష్టపడి పనిచేస్తున్న హెచ్ఎం రవికుమార్ గారిని సత్కరించడం జరిగింది. స్కూల్ స్టాఫ్ ను, ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్**

ఇది కథ నిజం న్యూస్



కొత్తగూడెం: యువజన కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ, టేకులపల్లి ఇల్లందు మండల పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేయాలని, రానున్న రోజుల్లో జరగబోయే జిల్లా ఎక్స్టెండెడ్ మీటింగ్ ను విజయవంతం చేయాలని, యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీలు కసనబోయిన రామ్మూర్తి, గులాం మతిన్, పల్లి ప్రణయ్, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఈసం లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ తేజావత్ ఉమేష్, మండల అధ్యక్షులు పూనెం మధు, వాంకుడోత్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు చిలువేరు చంద్రశేఖర్, పూనం వెంకటేష్, పోరండ్ల నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఎ.పి.చంద్రశేఖర్ కుమారుని

**- రిసెప్షన్ శుభకార్యంలో పాల్గొన్న రాజకీయా ప్రముఖులు**

ఇది కథ నిజం న్యూస్



హైదరాబాద్:? మంగళవారం నాడు, జూబ్లీహిల్స్ లోని జె.ఆర్.సి కన్వెన్షన్ లో లిమాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఎ.పి.చంద్రశేఖర్ లి కుమారుని ప్రణయ్ మరియు విష్ణు ప్రియా ల రిసెప్షన్ శుభకార్యం జరిగింది...ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు , పొన్నాం ప్రభాకర్ ,వివేక్ వెంకటస్వామి ,శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ ,ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ ఆలీ ,కేశవరావు ,ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్ ,ప్రభుత్వ విప్. పట్నం మహేందర్ రెడ్డి , నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవ రెడ్డి , పరిగి శాసనసభ్యులు రామ్ మోహన్ రెడ్డి ,చేవెళ్లే శాసన సభ్యులు కాలే యాదయ్య ,మాజీ మంత్రివర్యులు జానా రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,మాజీ రాజ్యసభ సభ్యులు వి.హెచ్. హన్మంత్ రావ్ , మాజీ ఎంపీలు. మధు యక్షి గౌడ్ ,సర్వే సత్యనారాయణ ,మాజీ శాసన సభ్యులు జగ్గారెడ్డి ,ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ ,కార్పొరేషన్ ఛైర్మెన్లు అనిల్ ,కాలువ సుజాత , మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి ,సతీష్ మాదిగ , జహీరాబాద్ నియోజకవర్గ ముఖ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ధర్మ పోరాట దీక్షలను విజయ వంతం చేయండి.

**- సమస్త బీసీ శ్రేణులకు మరియు సహచర సామాజిక కులాలకు బిసి జేఏసి పిలుపు**

ఇది కథ నిజం న్యూస్

తేది. 12.11.2025 బుధవారం రోజున హుస్నాబాద్ పట్టణం లోని రాజ రాజేశ్వర ఫంక్షన్ హాల్ లో బీసీ జేఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో 42%బీసీ లకు రిజర్వేషన్ స్థానిక సంస్థ లలో, విద్యా, ఉద్యోగాలలో కల్పించాలని జరిగిన తెలంగాణ బంద్ కు సహకరించిన అన్ని పార్టీల ప్రతినిధులకు సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. సమీక్షా సమావేశం జరిగింది. రేపు జరగబోయే ధర్మపోరాట దీక్ష ను విజయవంతం చేయాలని సమావేశం కోరింది.ఈ కార్యక్రమం హుస్నాబాద్ బీసీ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ అధ్యక్షత న జరిగింది. ఈ కార్యక్రమం లో హుస్నాబాద్ సింగిల్ విండో ఛైర్మన్ బోలిశెట్టి శివయ్య, మాజీ ఎం. పి. పి. ఆకుల వెంకట్, బి ఆర్ ఎస్ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు అన్వర్, జేఏసీ ప్రతినిధులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, మెతుకు కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు వడ్డెపల్లి వెంకటరమణ, కోడం ప్రభాకర్, పెరుమాండ్ల



నర్సాగౌడ్,మ్యాదరబోయిన శ్రీనివాస్, మైదంశెట్టి వీరన్న, వల్లపు రాజు, గట్టు రాములు, అలువోజు రవీందర్,మార్క అనిల్ గౌడ్, బైరి శ్రీనివాస్,పున్న సారయ్య, కేశవేణి రమేష్ తదితరులు పాల్గొన్నారు.జై బిసి బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయాలని, ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ?అష్టాంగ ఆందోళనలు? కార్యక్రమాలలో భాగంగా ఈనెల 13 వ తేదీన (గురువారం) రోజున అనగా (13 ది11 ది25 గురువారం) రోజున రాష్ట్ర వ్యాప్తంగా. బిసిల ధర్మ పోరాట దీక్షలుచ చేపట్టాలని బిసి జేఏసి నిర్ణయించడం జరిగింది

# కళ్లలో కారం కొట్టి.. పుస్తెలతాడు అపహరణ

ఇది కథ నిజం న్యూస్



జోగిపేటలో పట్టపగలు ఇంట్లోకి చొరబడి బంగారు పుస్తెలతాడు దోచుకెళ్లారు. స్థానికుల వివరాలు.. ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలు శంకరంపేట మణెమ్మ కళ్లల్లో కారం కొట్టి మెడలోని 4 తులాల పుస్తెలతాడు గొలుసు దోచుకెళ్లాడు. వృద్ధురాలి కూతురు వెంకట లక్ష్మి అప్రమత్తమై దొంగను పట్టుకునేందుకు ప్రయత్నం చేయగా, వెంకట లక్ష్మిపై దాడి చేసి తోసేసి దుండగుడు పరారయ్యారు. ఈ ఘటన పై పోలీసులకు కాలనీవాసులు సమాచారం ఇచ్చారు.

# మహా రుద్ర యాగ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన

**- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

ఇది కథ నిజం న్యూస్



బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు నవంబర్ 17వ తారీకు (సోమవారం) నాడు నిర్వహించనున్న మహా రుద్ర యాగ ఏర్పాట్లను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.అధికారులు, నిర్వాహకులు,సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీటి, ఫైర్ సేఫ్టీ,అన్నదానం,వంటి సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.యాగం ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన సహకారాలు అందజేస్తానని అన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.కావున భక్తులు అధిక సంఖ్యలో ఈ మహారుద్రయాగ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# రిగ్గింగ్ చేయడం పాజిబుల్ కాదు: PCC చీఫ్

**- జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ రిగ్గింగ్కు**

ఇది కథ నిజం న్యూస్



పాల్పడిందన్న BRS ఆరోపణలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తిప్పికొట్టారు. 'రిగ్గింగ్ చేయడం పాజిబుల్ కాదు. ఇది పాత జమానా కాదు. BRS వాళ్లు ఓడిపోతున్నామనే బాధలో మాట్లాడుతున్నారు. మళ్లీ మేమే వస్తాం. హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక ఎన్నికలపై ముందుకు వెళ్తాం. క్యాబినెట్ విస్తరణ సీఎం, అధిష్ఠానం చూసుకుంటుంది' అని మీడియాతో చిట్చాట్లో తెలిపారు.

# సదశివాపేట నూతన పేంటింగ్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఇది కథ నిజం న్యూస్



పేంటింగ్ యూనియన్ అసోసియేషన్ సర్టిఫికెట్ లను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా అందజేశారు...అసోసియేషన్ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి వారిని సన్మానించారు...ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సూచనల మేరకు అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నట్లు వారు తెలిపారు. ..పెయింటింగ్ రంగంలో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రభుత్వం నుంచి లభించాల్సిన సబ్సిడీలు అందజేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ..యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు ఆఫిజ్ అలీ మహుమద్, ఉప అధ్యక్షులు యూసుఫ్ అలీ మహుమద్ ఎన్నిక. ..కార్యక్రమం లో చింత సాయినాథ్ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, ఖలీమ్ పటేల్, సామీ, డిడిగా నాగేష్, కమిల్, పేంటింగ్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు. ..

# పాఠశాలల పరిశుభ్రతకు నిధులు

**- విడుదల : డీఈఓ**

ఇది కథ నిజం న్యూస్



సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రత కోసం జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన నిధులు విడుదలైనట్లు జిల్లా విద్యాధికారి (డీఈఓ) వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల' ఆధ్వర్యంలో ఈ నిధులను ఖర్చు చేయాలని ఆయన సూచించారు. ఈ విషయాన్ని పాఠశాలల హెచ్ఎంలు తప్పకుండా గమనించాలని డీఈఓ పేర్కొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ సీఈవో విచారణ..

ఇది కథ నిజం న్యూస్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటి స్థలం వివాదంపై జడ్పీ డిప్యూటీ సీఈఓ గీతరెడ్డి విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన పచ్చుకాంతం సదానందం, గొళ్ళని వెంకటేష్, కృష్ణ ల మధ్యన ఇంటి స్థలం వివాదం పై వారు విచారణ చేపట్టారు. రికార్డులను పరిశీలించి, క్షేత్ర స్థాయిలో స్థలం ను వారు పరిశీలన చేశారు. విచారణలో భాగంగా స్వీకరించిన పలు రికార్డులు, సాక్షులు, పిర్యాదు దారుల నుండి సేకరించిన వాంగ్మూలాలను జిల్లా కలెక్టర్ కు అందజేస్తానని ఈ సందర్భంగా సీఈఓ తెలిపారు. వీరితో ఎంపీడీవో రాజేందర్ మండల పంచాయతీ అధికారి సుధాకర్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ కానిస్టేబుల్ సాయి రామకృష్ణ.. గ్రామస్తులు పాల్గొన్నారు

# అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆత్మీయ సమ్మేళనం

ఇది కథ నిజం న్యూస్



తెలంగాణ రాష్ట్రంలో అలయన్స్ ఉద్యమ అభివృద్ధిపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కరీంనగర్లో ఘనంగా జరిగింది.అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నగరంలోని ఐఎంఏ భవనంలో ఈ సమావేశం జరిగింది.సంస్థ వ్యవస్థాపకులు, మాజీ అంతర్జాతీయ అధ్యక్షులు బి. తిరుపతి రాజు, ప్రస్తుత అధ్యక్షుడు ఆర్.కే. సక్సేనా ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా అలయన్స్ సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు ప్రతి సభ్యుడు తన వంతు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.137ఏ, 137బి, 258, 271 జిల్లాలకు చెందిన గవర్నర్లు, ఉపగవర్నర్లు, మాజీ గవర్నర్లు, కార్యదర్శులు, సమన్వయకర్తలు, ప్రజాసంబంధ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.సమాజ సేవ, ఐక్యత, సేవా విస్తరణ పట్ల ప్రతి సభ్యుడు నిబద్ధతతో వ్యవహరించాలని వక్తలు సూచించారు.

# స్వర్ణ నిధి పథకాలను ప్రారంభించిన డిడిఎం కృష్ణ బ్రాంచ్ మేనేజర్ తేజ

ఇది కథ నిజం న్యూస్




ఝరాసంగం : జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ ఝరాసంగం బ్రాంచ్ ఆధ్వర్యంలో ఎల్గోయి గ్రామంలో స్వర్ణ నిధి డిపాజిట్ పథకము ప్రారంభించడం జరిగింది స్వర్ణ నిధి డిపాజిట్ స్కీమ్ ఫస్ట్ నవంబర్ నుండి 30 నవంబర్ వరకు వర్తిస్తుందని అధికారులు తెలిపారు పీరియడ్ 444 రోజులు వడ్డీ 7.75 % మరియు సీనియర్ సిటిజన్స్ కి 8.25% అత్యధిక వడ్డీ శాతం ఇవ్వబడుతుందని. నాబార్డ్ డిడిఎం కృష్ణ బ్రాంచ్ మేనేజర్ తేజ తెలిపారు,బ్యాంకు రిలేటెడ్ ప్రొడక్ట్స్ డిపాజిట్ స్కీం,ఫిక్స్ డిపాజిట్( ఎఫ్ డి ), రికరింగ్ డిపాజిట్( ఆర్.డి ) లాకర్ ఫెసిలిటీ, గోల్డ్ లోన్స్ ఫెసిలిటీ గురించి వివరించడం జరిగింది ఇన్సూరెన్స్ ప్రొడక్ట్స్ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన మరియు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన గ్రామ ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు

# పోలంపల్లి లో బండి సంజయ్ సైకిల్ ల పంపిణి.

ఇది కథ నిజం న్యూస్



పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను బుధవారం పోలంపల్లి పాఠశాలలో పంపిణి చేసారు.స్థానిక బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన బిజెపి మండల అధ్యక్షులు జగదీశ్వర చారి మాట్లాడుతూ సైకిల్ లే కాకుండా 10 వ తరగతి వారి పరీక్ష ల ఫీజు లను కూడా కేంద్ర మంత్రే చెల్లించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు.సైకిల్ లతో పాటుగా విద్యార్థుల పరీక్ష ఫీజులను చెల్లిస్తున్నటువంటి కేంద్ర మంత్రి బండి సంజయ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇంచార్జ్ మండల విద్యాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఉపాధ్యాయ సిబ్బంది, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు వొద్నాల రవీందర్,పడాల శ్రీనివాస్ గౌడ్,పడాల సారయ్య, రాపర్తి రవీందర్, బుడిగే మహేష్,బుడిగే నరేష్, కాశవేణి రాజు,పచ్చిమట్ల మల్లయ్య, పడాల తిరుపతి,రేగూరి సుగుణాకర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రెడ్డి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.